వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 జనవరి 2024

## ప్రతిభ కనబరచిన సిబ్బందికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప క్రైం, జనవరి 19, ప్రభాతవార్త

పోలీసు సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నలుగురు సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డులు, ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పీఎస్ పరిధిలో వాహన తనిఖీలో ఎలాంటి బిల్లులు లేకుండా తరలి స్తున్న రూ.35లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, నవీన్‌కుమార్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జమ్మలమడుగు పీఎస్ పరిధిలో వాహన తనిఖీలో ఎలాంటి బిల్లులు లేకుండా తరలి స్తున్న రూ.5లక్షలు నగదు స్వాధీనం చేసుకోవ డంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు నాగేంద్ర, లక్ష్మణ్‌లను ఎస్పీ అభినందించారు. వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న సిబ్బంది మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## అన్నమాచార్య ఫార్మసి విద్యార్థినికి బంగారు పతకం

### జెన్‌టియు యూనివర్శిటీలో 86.42 శాతం మార్కులతో ఫస్ట్



రాజంపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

జెన్‌టియు అనంతపురం యూనివర్శిటీ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన అన్నమాచార్య ఫార్మసి కళాశాల విద్యార్థిని వడ్డే విశాలాక్షికి బంగారు పతకం లభించింది. ఫార్మసి కళాశాల ఫలితాల అనంతరం బిఫార్మసి చదువుతున్న విశాలాక్షి 86.42 శాతం మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. ఈ మేరకు యూనివర్శిటీ గోల్డ్‌మెడల్‌ను విశాలాక్షికి ప్రకటించింది. బంగారు పతకం అందుకున్న విశాలాక్షిని అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందనసభలో ప్రశంసించారు. విశాలక్షిని ఫార్మసి చదువుతున్న మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని బాగా చదివి అన్నమాచార్య విద్యా సంస్థలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత, ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పాయల్లారెడ్డి, ఛైర్మన్ రామచంద్రారెడ్డి ప్రశంసించారు.

### తెలుగు సాహిత్యంలో

# తరగని సంపద వేమన పద్యాలు

## యోగి వేమన జయంతి వేడుకల్లో కలెక్టర్ విజయ్ రామరాజు



కడప జనవరి 19, ప్రభాతవార్త

సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తెలుగు భాషను సరళంగా వర్ణించిన ప్రజాకవి యోగి వేమన అని, ఆయన కూర్చిన ఆటవెలది పద్యాలు.. తెలుగు సాహితీ రంగంలో తరగని సంపద అని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అభివ ర్ణిం చారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో "యోగి వేమన" జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఆటవెలది పద్యాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వాన్ని అందించిన ఘనత యోగివేమన సాహితీ ప్రత్యేకత అన్నారు. సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు వేమన అన్నారు. తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసి.. అరుదైన స్థానాన్ని పొందిన మహనీయుడని కొనియాడారు. భాషను, భావాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వేమన ప్రతి రంగాన్ని నిశితంగా పరిశీలించి నాటి సమాజంలో జరిగే అక్రమాలపై తనదైన శైలిలో నిర్భయంగా నిజాయితీగా వర్ణించారన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత జీవితంలో కుటుంబంతో సంతోషంగా ఉంటే ఉద్యోగ విషయాల్లో కూడా సంతోషంగా పనిచేయగలుగుతామని పేర్కొన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను పెంపొందించే కావ్యాలను.. యువత ఆదర్శంగా తీసుకొని నవ సమాజ సంస్కరణలో ప్రతి ఒక్కరు భాగ స్వామ్యం కావాలని పేర్కొన్నారు. అంతకుముందు యోగి వేమన చిత్రపటానికి.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు.. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి




కడప జనవరి 19, ప్రభాతవార్త

జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు డిఐఈపిసి సభ్యులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి కలెక్టర్ తోపాటు జేసీ గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని.. ఉన్న అవకాశాలను సద్వినియోగిస్తూ.. పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని విస్తృతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధితో పాటు.. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరికి సంబంధించి 2 యూనిట్లకు, జెనరల్ కేటగిరికి సంబంధించి 1 యూనిట్ కు, ఐడిపి 2015-20 ప్రకారం పరిశ్రమల వడ్డీ రాయితీ 2 యూనిట్లకు, ఐడిపి 2020-23 ప్రకారం పరిశ్రమల వడ్డీ రాయితీ 2 యూనిట్లకు, ఐడిపి 2015-20 ప్రకారం పరిశ్రమల (జెనరల్) పవర్ కాస్ట్ రీయింబర్స్మెంట్ 2 యూనిట్లకు, ఐడిపి 2020-23 ప్రకారం పరిశ్రమల (జెనరల్) పవర్ కాస్ట్ రీయింబర్స్మెంట్ 3 యూనిట్లకు, ఐడిపి 2015-20 ప్రకారం పరిశ్రమల (జెనరల్) స్టాంప్. డ్యూటీ రీయింబర్స్మెంట్ 1 యూనిట్‌కు.. మొత్తం 13 యూనిట్లకు గాను.. రూ.30.6 లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ఎం నాగరాజు, డిక్కీ.కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపిఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ, వాణిజ్య పన్నుల శాఖ, ఏపిఎస్ పిడిసిఎల్, లేబర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### విద్యుత్తు సమస్యలకు

# యుద్ధ ప్రాతిపదికన చర్యలు

## అధికారుల సమావేశంలో జిల్లా ఎస్ఇ ఎస్.రమణ



చిట్వేలి, జనవరి 19 ప్రభాతవార్త

వ్యవసాయ, గృహ, పారిశ్రామిక అవసరాల్లో ఏర్పడే విద్యుత్తు సమస్యలను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ఇబ్బందులను అధిగమించాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 33/11కెవి భాకరాపురం సబ్‌స్టేషన్‌లో అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తాను మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా నిరంతరాయ విద్యుత్తు సరఫరాకు ఉన్న సమస్యలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఫీజులు వేయడం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయడంలో అధికారులు అలసత్వం వహించరాదని హెచ్చరించారు. గరిష్టంగా రెండు రోజుల్లోనే ఉచితంగా ఈ ప్రక్రియ జరగాలన్నారు. రాజంపేట, కోడూరు ప్రాంతంలో ట్రాన్ స్ఫార్మర్‌ల రిపేరు యూనిట్లు ఉన్నాయని సుమారు 2000 మేర లోడింగ్ స్టాకు అందుబాటులో ఉందన్నారు. ఆర్‌డిఎస్ఎస్ సిస్టంతో గృహ, వ్యవసాయ విద్యుత్తును వేరుపరిచి మరింత మెరుగైన విద్యుత్తును అందిస్తామని, ఇది మార్చి 25కు అందుబాటులోకి వస్తుందన్నారు. అడవి జంతు వుల రక్షణగా వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు ఉపయోగం 139 సెక్షన్ 2003 యాక్టు ప్రకారం నిషేదమని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. 12500 డిపాజిట్‌తో మూడు పోల్స్‌తో కూడిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ రైతులు పొందవచ్చన్నారు. దొంగతనాలను అరికట్టడానికి కాపర్ వైరు స్థానంలో అల్యూమినియంతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్‌లను అందిస్తున్నామన్నారు. వినియోగ దారులతో అధికారులు మర్యాదపూర్వకంగా ఉండాలని, విద్యుత్తు చౌర్యాన్ని అరికట్టాలని తక్కువ ఎత్తులో గల లైన్లను సత్వరమే మార్చాలని సూచించారు. చిట్వేలి మండల పరిధిలో 12 లక్షల మేర వ్యవసాయ విద్యుత్తు బకాయిలు ఉన్నాయని రైతులు సత్వరమే చెల్లించాలన్నారు. సమస్యల్లో మార్పు లేకుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్‌రెడ్డి, కోడూరు సబ్‌డివిజన్ డిఇఇ భాస్కర్‌రావు, చిట్వేలి ఎఇ జివి చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

### రా... కదలిరా... అంటూ

# కమలాపురం కాలు దువ్వుతోంది

## కమలాపురం బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు





కడప వైద్యవిభాగం, జనవరి 19, ప్రభాతవార్త

- ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా రాలేదు
- బాబాయ్‌ను హత్య చేసిన వారికి అధికారం ఇస్తారా?
- జగనన్న బాణం ఇపుడు రివర్స్‌లో పని చేస్తోంది

నా జీవితంలో చూడని స్పందనను ఇప్పుడు చూస్తున్నా... రా... కదలిరా... అంటూ కమలాపురం కాలు దువ్వుతోందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఉండే మహిళల భద్రత కోసం రైతుల బాగు కోసం ఈ ప్రభుత్వం గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం కమలాపురంలో రా కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. కడపలో అన్ని సీట్లు గెలిపించిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదన్నారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు తేలేదన్నారు. కమలాపురం సాక్షిగా చెబుతున్నా పులివెందులలో కూడా టీడీపీ గెలుస్తుందన్నారు. వైసీపీని నిలదీసే పరిస్థితి ఈ ప్రభుత్వం కొనితెచ్చుకుందన్నారు. వివేకాను దారుణంగా హత్య చేసి కేసును మలుపుల మీద మలుపులు తిప్పారన్నారు. నేను రా కదలిరాకు వచ్చానని బాబాయ్‌ని హత్య చేసిన వారికి తిరిగి అధికారం ఇస్తారా అని ప్రశ్నించారు. మందుబాబులను జగన్ మోసం చేశారన్నారు. ఎన్నికల సమయంలో మద్యపానం నిషేధమని చెప్పి ఇప్పుడు మద్యం ధరలకు రెక్కలు వచ్చేలా చేశారని మండి పడ్డారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చింది తెదేపా ముద్దు బిడ్డ ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానన్నారు. నీళ్లు ఉంటే పరిశ్రమలు వస్తాయి. నిరుపేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పని ఉండదన్నారు. ఈ ప్రభుత్వంలో రెడ్లు మాత్రమే బాగుపడ్డారని సూచించారు. చెల్లికి న్యాయం చేయలేని వాడు మీకు, నాకు న్యాయం చేస్తాడా అని జగనన్న బాణం ఇప్పుడు రివర్స్‌లో వస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇంటికి పంపుతా, ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామన్నారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని రైతు రాజ్యం తెస్తామని రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే పేరుకు డాక్టర్ కానీ వాటాల ఎమ్మెల్యే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే బెట్టింగ్ ఎమ్మెల్యే బీసీ నేతను పొట్టన పెట్టుకున్నారు. కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాపురం



చిన్న గ్రామం. కానీ ఎమ్మెల్యే భూముల కోసం నగర పంచాయతీ చేశారు. సర్వారాయసాగర్ కాలువలు నిర్మించలేక పోయారు, కరువు వచ్చినా కరువు మండలాలను ప్రకటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు డ్రిప్ పరికరాలు ఇవ్వలేదని పండగ కానుక లేదని పెళ్లి అయినా పైసా ఇవ్వడం లేదని రీ సర్వే పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి సీమకు నీళ్లు ఇచ్చారన్నారు. అధికారం లోకి వచ్చాక కొప్పర్తిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





### ఆంధ్రాకే తలమానికం

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేల్ రూరల్ జనవరి 19, ప్రభాతవార్త

ఆంధ్రాకే తలమానికంగా విజయవాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద క్కర్ 124 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. విజయవాడలో జరగబోయే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 126 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ సుధతో పాటు ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటి నియోజకవర్గ సభ్యులు సి. నారాయణ, వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, గొడుగునూరు ప్రతాప్, అంబేద్కర్ భవన నిర్వహణ కమిటి అధ్యక్షులు జకరయ్య తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి కుల, మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విజయవాడ నగరంలో రూ.400కోట్ల వ్యయంతో విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా చేపట్టడం జరిగిందన్నారు. బత్తలకూరి కేశవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పి. శిఖామణి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ కార్యదర్శి పి.వెంకటరమణ, మీడియా ప్రతినిధి లకి 2నేని వినయ్, గిలకా ముని స్వామి, దళిత నాయకులు ఉప్పలూరు మునెయ్య, డాక్టర్ శ్రీను, గొల్లపల్లె భాస్కర్ పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు 2లో

ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషను సన్మానించిన జైభీమ్ దళిత సేన 2లో

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం 4లో

పోలీసు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే 4లో

# చంద్రబాబు సభకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు





ప్రొద్దుటూరు, జనవరి 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అరాచక పాలన అంతమొందించి గద్దె దింపేందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా కదలిరా అన్న పిలుపుతో శుక్రవారం కమళాపురంలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రొద్దుటూరు నుండి అన్ని వర్గాల నాయకులు పోటీలు పడి భారీ జనసమీకరణతో తరలివెల్లారు. టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 10వేల మందితో సభకు హాజరౌతున్నట్లు ముందుగానే ప్రకటించిన సంగతి తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం తన నివాసంలోనే టిడిపి శ్రేణులకు భోజన సదుపాయం కల్పించి అక్కడి నుండి ర్యాలీగా కమళాపురం సభకు బయలుదేరారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శ్రీదేవి కళ్యాణ మండపం నుండి పెద్దఎత్తున టిడిపి శ్రేణులతో నంద్యాల వరదరాజులరెడ్డి, కొండా రెడ్డి నేతృత్వంలో ర్యాలీగా కమళాపురం సభకు ఎర్రగుంట్ల సమీపంలో వారి అనుచరులకు భోజన సదుపాయం కల్పించారు. సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో యువత 1000 ద్విచక్ర వాహనాలలో తరలివెల్లారు. 50బస్సులు, 300కార్లు మరో 500ద్విచక్ర వాహనాలు, 50ట్రాక్టర్లు, 10మినీ లారీలలో జనాన్ని తరలించారు. ప్రొద్దుటూరు నియోజికవర్గం నుండి అన్ని వర్గాల నాయకులు ఇంత పెద్ద ఎత్తున చంద్రబాబు సభకు టిడిపి శ్రేణులు, అభిమానులను తరలించి సభను విజయవంతం చేయడం విశేషం.

## 46 మద్యం సీసాలు స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు

చాపాడు, జనవరి 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని పల్లవోలు గ్రామం వద్ద శుక్రవారం ప్రొద్దుటూరు మండలం బొజ్జవారిపల్లె గ్రామానికి చెందిన చిన్న గూడు బాయ్ గారి రహమతుల్లా అనే వ్యక్తి వద్ద నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న 46మద్యం సీసాలను ఎస్ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు ముందస్తు సమాచారం మేరకు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## స్పందన మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బిజేపీలో చేరిక

ప్రొద్దుటూరు, జనవరి 19, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం వెంకటేశ్వర్ల పేటకు చెందిన స్పందన మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు దుంపలగుట్ల నాగసుబ్బమ్మ శుక్రవారం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సంధర్భంగా గొర్రె శ్రీనివాసులు ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం సంక్షేమం కోసం ముఖ్యంగా మహిళా సంక్షేమం కోసం బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ పధకాలకు ఆకర్శితురాలినై బిజెపిలోచేరినట్లు ఆమె వెల్లడించారు. బిజెపిలో ప్రతి మహిళకు రక్షణ ఉంటుందని, బిజెపి ప్రభు త్వం అందించే సంక్షేమ పధకాల ద్వారా ఉపాధి అవకాశాలు కూడ మెండుగా ఉంటాయని వీటిని మహిళలందరు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

## సామాజిక విప్లవానికి నాంది పలికింది వైసిపి ప్రభుత్వమే

ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 19, ప్రభాతవార్త



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ఆవిష్కరిస్తూ రాజ్యాధికారంలో సామాజిక విప్లవానికి నాంది పలికింది వైసిపి ప్రభుత్వమే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. సామాజిక సమతా సంకల్పసభ పేరుతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి విజయవాడలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ విష్కరణ సభకు ప్రొద్దుటూరు పట్టణం నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, ప్రజలు శుక్రవారం ఉదయం బయలుదేరి వెల్లారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి, వందల కోట్ల రూపాయల వ్యయంతో 19ఎకరాల విస్తీర్ణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125అడుగుల సామాజిక న్యాయ మహాశిల్పం విజయవాడలోని ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో ఆవిష్కరించనున్న నేపథ్యంలో, ప్రొద్దు టూరు నియోజికవర్గ వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నేతృత్వం లో దాదాపు 400మంది ఉదయం 6గంటల ప్రాతంలో రాజన్న భోజనశాల వద్ద నుండి 5బస్సులలో బయలుదేరి విజయవాడకు చేరుకోనున్నారని వివరించారు. వైసిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలు వారి వారి వాహనాలలో సభాస్థలికి చేరుకోనున్నారని తెలిపారు. సామాజిక న్యాయం, విప్లవానికి నాంది పలికింది తమ వైసిపి ప్రభుత్వమేనని ఇందులో భాగంగానే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించనున్నారని, నియోజికవర్గం నుండి దళిత సంఘాల నాయకులు, దళిత సోదర సోదరీమణులు పెద్దఎత్తున కార్యక్రమానికి బయలుదేరుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, దళిత నాయకులు సుధాకర్ మాదిగ, గోసా మనోహర్ పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన సీఐ

ముద్దనూరు, జనవరి 19, ప్రభాతవార్త



కడప జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చెక్ పోస్టలను ఏర్పాటు చేశారు. తనిఖీలో భాగంగా ముద్దనూరు 4రోడ్ల కూడలి నందు సీఐ నరేష్ బాబు తన సిబ్బందితో కలిసి వాహ నాలను తనిఖీ చేశారు. సీఐ మాట్లాడుతూ వాహణాలలో డబ్బు, విలువైన వస్తువులకు సరైన పత్రాలు ఉంటే తీసుకువెల్లాలని అటు పత్రాలు లేని ఎడల వాటిని సీజ్ చేస్తామని వాహణదారులకు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజినేయులు, రవికాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కెమికల్స్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, జనవరి 19, ప్రభాతవార్త

నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పవన్ కెమికల్స్ నందు శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జీ ఎస్. బాబాఫకృద్దీన్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ చట్టాలు, నీటి యొక్క ప్రాముఖ్యత, కార్మికులు, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పనిచేసే చోట తప్పనిసరిగా ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కలిగించేలా యాజమాన్యం చూసుకోవాలి. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పారా లీగల్ వాలంటీర్ దశరథరామిరెడ్డి, పవన్ కెమికల్స్ మేనేజ్‌మెంట్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ

– ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భవనాశి వెంకట సుబ్బరాయుడు

కడప వైద్యవిభాగం, జనవరి 19, ప్రభాతవార్త



తమ సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు విజయవాడలో ఈనెల 18, 19 తేదీల్లో సమాజవాది పార్టీ కార్యాలయంలో నవ సమాజ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందని కడప, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు భవనాశి వెంకట సుబ్బరాయుడు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో ఆయా నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అసెంబ్లీ స్థానానికి ఎంపీ స్థానానికి పోటీ చేయదలచిన వారు సమాజవాది పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అప్లికేషన్ తీసుకొని వారి వివరాలు తెలపాల్సి ఉందన్నారు. కడప జిల్లా నుంచి పది నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని రాష్ట్ర నాయకులకు తెలిపానన్నారు. జిల్లాలోని బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భవనాశి వెంకట రమశ్రీ, కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొప్పోలి స్వప్నకు మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీసాల నాగమునెయ్యలకు అప్లికేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి బీ ఫాం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

## ఘనంగా ఏపీ జేఏసీ మహిళా విభాగం ఆవిర్భావ సమావేశం



కడప వైద్యవిభాగం, జనవరి 19, ప్రభాతవార్త

ఏపీ జేఏసీ అమరావతి కడప జిల్లా మహిళా విభాగం ఆవిర్భావ సమావేశం శుక్రవారం జిల్లా ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ కె.కృష్ణకుమార్ అధ్యక్షతన కడప రెవెన్యూ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కడప జిల్లా మహిళా విభాగం కమిటీ ఎన్నిక జరిగింది. మహిళా విభాగం ఛైర్‌పర్సన్ మేరీ విజయకుమారి(రెవెన్యూ), ప్రధాన కార్యదర్శి విజయమ్మ(ఆర్టీసీ), కోశాధికారి కమల, సుజాతను సెక్రటరీగా, శారదాదేవిని ఛైర్‌పర్సన్‌గా, అనురాధను, శిరీషను కోఛైర్‌పర్సన్లుగా, పద్మావతి, ప్రియాంక, విజయమ్మను సెక్రటరీలుగా, వీరితో పాటు వివిధ డిపార్టుమెంట్లకు చెందిన వారితో మొత్తం 13 మందితో వైఎస్ఆర్ జిల్లా అమరావతి జేఏసీ మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీపలిశెట్టి దామోధర్, ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జీవీ నరసయ్య, రాష్ట్ర మహిళా విభాగ ఛైర్‌పర్సన్ పారేలక్ష్మి, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, అసోసియేట్ ఛైర్‌పర్సన్ శివకుమారిరెడ్డి, గంటా పావని, ట్రెజరర్, మరియు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేడు జవహర్ నవోదయ పరీక్ష

లక్కిరెడ్డిపల్లె, జనవరి 19, ప్రభాతవార్త

5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతి ప్రవేశం కోసం జవహర్ నవోదయ పరీక్ష నేడు జరుగుతుందని జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలో 270 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారని వారు హాల్‌టికెట్లు అంతర్జాలంలో పొందాలన్నారు. పరీక్ష వివరాలన్నీ హాల్ టికెట్‌లో ఉంటాయని వాటి మేరకు పరీక్షకు రావాలన్నారు.

## శ్రీఅయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 19, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు గ్రీన్ ల్యాండ్ కాలనీలో కమిటీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు ఇంటింటికి తిరిగి పంచడం జరిగింది. పెద్దలు విశ్వహిందూ పరిషత్ మల్లికార్జునరావు, నాగార్జున ఆదేశాల మేరకు సంజీవ్‌నగర్, స్వరాజ్ నగర్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో శ్రీరాముల వారి అక్షింతలు దేశవ్యాప్తంగా మహోన్నతమైన పవిత్రమైన కార్యక్రమాన్ని శ్రీరాముల వారి అక్షింతలు ఇవ్వడం జరుగుతోంది. ఈనెల 22వ తేదీ బాలరాముల వారి ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది. కార్యక్రమంలో చలపతిరావు రాగల రమణయ్య కాలనీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## యోగివేమనకు నివాళులు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త



వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు, కళాశాల డీన్ ఆచార్య రమణయ్య ఇతర అధ్యాపకులు పూలమాలలు వేసి యోగి వేమనకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సంధర్బంగా ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ వేమన ప్రజాకవి, సంఘ సంస్కర్త, బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తకరూపంలో తొలిసారిగా వెలుగు లోకి వచ్చాయని "విశ్వదాభి రామ వినురవేమ" అనే మాట వినని వారు ఉండరని అలాగే పామరు లకు కూడ అర్ధమయ్యే భాషలో పద్యాలు ఉండేవని, అధ్భుతమైన కవిత్వం, అనంతమైన విలువగల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులను తెలియపరిచాడని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య జయ చంద్రారెడ్డి, భోధన భోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వేమన పద్యాల ఆవశ్యకతపై ప్రచారం

జమ్మలమడుగు, జనవరి 19, ప్రభాతవార్త

వేమన పద్యాల ఆవశ్యకత ప్రచారం జమ్మలమడుగు పట్టణంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు రంగనాయులు నిర్వహిం చారు. నేటి తరం వేమన పద్యాలు జ్ఞాన ఆవశ్యకత ఉందని వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండ ల కేంద్రంలోని పల్లె ప్రాంతముల సీఐ గోపాలరెడ్డి అక్కడ లేనందున కిరణ్ పోలీస్‌కు జ్ఞానం తెలియజేస్తూ సీఐని కూడా తత్వార్థ బోధిని గ్రంథంను ఇవ్వాల్సిందిగా తెలియజేస్తూ ఆయనకు కూడా గ్రంథాన్ని ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు రంగనాయకులు, నరసింహా, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, రమణ,చలపతి, లక్ష్మిప్రియ, లక్ష్మి పూర్ణిమ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణపై అవగాహన

కడప, జనవరి 19, ప్రభాతవార్త



మండలంలోని చెములపల్లి, రావుపల్లి గ్రామాల్లో శుక్రవారం జిల్లా వ్యవ సాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.శ్రీనివాసాచారి, డాక్టర్ జాన్సన్ రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు చనిపోకుండా తీసుకోవాల్సిన మందులను, వాటిని వాడే విధానాన్ని క్షుణ్ణంగా రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అర్చన, గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటకుమార్, రైతులు పాల్గొన్నారు.

## రాములవారి శోభాయాత్రను విజయవంతం చేయాలి



కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త

రాజీవ్ పార్క్ నుంచి ఎర్ర ముక్కపల్లె సర్కిల్ సంధ్యా సర్కిల్, 4రోడ్ల వరకు ర్యాలీగా వెళ్లి హిందూ బంధువులందరూ 21వ తేదీ కార్య క్రమంలో పాల్గొని శోభా యాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు సూర్యనారాయణ, రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, బాలస్వామిరెడ్డి, శ్రీరంజన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మోత్కురు సుబ్బరాయుడు, అర్జున్, మాజీ కార్పొరేటర్ హరి నారాయణ, తిరుమలయ్య, సుదర్శన్‌రెడ్డి, బీజేపీ నాయకులు లక్ష్మినారా యణ రెడ్డి, చలపతి, శారదా, శోభాభాయ్, తెదేపా నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, బొజ్జా తిరుమలేష్, జనసేన నాయకులు పత్తి చలపతి పాల్గొన్నారు.

## శ్రీరామ ఊరేగింపు

కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త



ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మితమవుతున్న శ్రీరాముల వారి మందిరం లో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 22వ తేదీన జరగనున్నదని వైకాపా నేతలు కిరణ్, సూర్యనారాయణ, రాణాప్రతాప్, దాసరి శివప్రసాద్, బాలకృష్ణారెడ్డి, రామాలయం వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కడప శ్రీవిజయదుర్గా దేవి అమ్మవారి ఆలయం నుంచి హౌసింగ్ బోర్డులోని శ్రీరామాలయం వరకు రాములవారిని ఊరేగింపు జరిగిందన్నారు. ఈనెల 21న కడపలో శ్రీరామ శోభాయాత్ర పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఉపముఖ్యమంత్రిని సన్మానించిన జైభీమ్ దళిత సేన



కడప కార్పొరేషన్, జనవరి 19, ప్రభాతవార్త

జైభీమ్ దళిత సేన, మాస్ ఆధ్వర్యంలో దళిత నాయకులు పల్లెకొండు సంపత్, చైతల్యలు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాను శాలువా కప్పి సన్మానించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ కడప నగరంలో అతి సుందరంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. విజయవాడలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. దళితుల ఔన్నత్యాన్ని పెంపొందించినందున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులిసునీల్, కార్పొరేటర్లు బాబు, చెన్న య్య, త్యాగరాజు, శ్యాంబాబు, వంశీ, మాస్, జైభీమ్ దళిత సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేశాపురంలో జయహో బీసీ సభ

చిన్నమండెం, జనవరి 19(ప్రభాతవార్త):



కేశాపురం గ్రామంలోని దేవలంపేటలో శుక్రవారం రాజంపేట పార్లమెంట్ టీడీపీ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి అలగాని రెడ్డప్ప ఆధ్వర్యంలో జయహో బీసీ సభను నిర్వహించారు. కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ నాయకులు, మండల బీసీ నాయకులు, నియోజకవర్గ బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు. అన్ని వెనుకబడిన కులాల నుండి వ్యక్తులు హాజరై తమ తమ సమస్యలను తెలియజేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలపై చూపుతున్న వివక్షను చేసిన హత్యలను పెట్టిన కేసుల గురించి ప్రసంగించారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వం 1983లో ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు టీడీపీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన స్వేచ్ఛను పదవులను ఏ కులమునకు కావాల్సిన పనిముట్లు అందజేయడంలోనూ సబ్సిడీ రూ.20 వేలు మంజూరు చేయడంలోనూ బీసీల ఆత్మగౌరవాన్ని నిలుపుకొని విధంగా పరిపాలించిందని బ్రిటీష్ వారి కాలం నుండి అణగదొక్కబడిన బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడి వారికి పెద్దపీట వేసి రాజకీయ పదవులు కానీ ఉద్యోగాలు కానీ కల్పించి మన గౌరవాన్ని కాపాడిందని పాల్గొన్న ప్రతి ఒక్కరూ అన్నారు. కార్యక్రమంలో నాయకులతో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

పెండ్లిమర్రి, జనవరి 19, ప్రభాతవార్త

ఎస్‌వీఈఈపీ యాక్టివిటీ 2024కింద నోడల్ అధికారి డీఏఓ నాగేశ్వరరావు మండలంలోని పాత సంగటిపల్లెలో శుక్రవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు ద్వారా ప్రగతి సాధిస్తారని వివరించారు. వీరితో పాటు ఆ గ్రామ ప్రజలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## కుల గణనను సమర్ధవంతంగా నిర్వహించాలి

ఎమ్ఎస్ఓ నాగరాజ

గోపవరం,జనవరి 19 ప్రభాతవార్త;



గణనను సమర్ధవంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాదికారి డాక్టర్ మర్రిపాటి నాగరాజ అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో శుక్రవారం కుల గణనను ప్రారంబించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లా డుతూ వాలెంటర్లు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక సర్వే ద్వారా ఈ కార్యక్రమా న్ని నిర్వహించాలన్నారు. మండల స్దాయి అదికారులందరూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షింస్తారన్నారు. వాలెంటర్లు సచివాలయ సిబ్బంది ఈకేవైఈని తప్పని సరిగ్గా చేయాలన్నారు. ఇందులో బాగంగా పిపికుంటలో కార్యదర్శి శ్రీనివాసుల్ రెడ్డి, గోపవరంలో కార్యదర్శి విజయకుమార్,సర్వేల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బ్రహ్మంగారి హుండి లెక్కింపు

బ్రహ్మంగారిమఠం, జనవరి19(ప్రభాతవార్త)



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు భక్తులు కానుకల రూపంలో హుండిలో వేసిన కానుకలను ఆలయంలో లెక్కించగా రూ. 37,15,145లు, 8గ్రాముల 750 మి.గ్రా.ల బంగారు, 475 గ్రాముల వెండి ఆదాయం వచ్చినట్లు ఆలయ దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజీ తెలిపారు. ఈ లెక్కింపు కార్య క్రమానికి పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంక టాద్రిస్వామి, దత్తాత్రేయ స్వామి, వీరంబొట్లయ్య స్వామి, గోవింద స్వామి, వీరభద్రయ్య స్వామి ధర్మపత్ని లక్ష్మి భ్రమరాంబ, నంద్యాల ఇన్‌స్పెక్టర్ శశి కుమార్ సమక్షంలో భక్తులు గ్రామస్థులు ఆలయ సిబ్బంది, బ్యాంక్‌వారు మేనేజర్ ఈశ్వరయ్యాచారి పాల్గొన్నారు.

## భయపెట్టి విధులలో చేర్చుకోవడం తగదు

పోరుమామిళ్ల, జనవరి19 (ప్రభాతవార్త)



సీఐటీయూ ఆద్వర్యంలో ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న అంగన్వాడీలను భయపెట్టి విధులలో చేర్చుకున్న సీడీపీవోను వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మేరి మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాజెక్టులో 315 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీ సులకు బదులుగా సమాధాన నోటీసులకు వివరణ ఇవ్వాలంటూ మభ్యపెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం వెంటనే కనీస వేతనం, ఈపీఎస్ సౌకర్యం కల్పించాలన్న డిమాండ్లు కల్పిం చాలని కోరారు. కార్యక్రమంలో జ్యోతమ్మ, రేణుక, సుధా, స్వాతి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా మహిళా విభాగం ఏర్పాటు

రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా మహిళా విభాగం కమిటీ ఎన్నిక రాయచోటి పట్టణం ఎన్జీవో భవన్‌లో శుక్రవారం జరిగింది. అన్నమయ్య జిల్లా మహి ళా విభాగం ఛైర్ పర్సన్‌గా నిర్మలా దేవి (రెవిన్యూ), ప్రధాన కార్య దర్శిగా ఎం. సాలమ్మ, (ఆర్‌సిటి)తో పాటు వివిధ డిపార్టుమెంటులకు చెందిన మరో 10 మందిని ఎంపిక చేశారు. అన్నమయ్య జిల్లా ఏపీజఎపీసీ అమరావతి ఛైర్‌పర్సన్ పి. నరసింహారావు, జనరల్ సెక్రెటరీ మల్లిఖార్జున అధ్య క్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపిజేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదర్, ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జిడి నరసయ్య, రాష్ట్ర మహిళా విభాగ ఛైర్ పర్సన్ పారేలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, అసోసియేట్ ఛైర్మన్‌పర్సన్ సైకం శివకుమార్‌రెడ్డి, గంటాపావని, ట్రెజరర్, వివిధ సంఘ నాయకులు, అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరు మంది జూదరుల అరెస్టు - కేసు నమోదు

వీరబల్లి, జనవరి 19, ప్రభాత వార్త :

మండల పరిధిలోని తాటిగుంటపల్లి పంచాయతీ శికారిపాలెం సమీపంలో జూదం ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4900 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## కమలాపురంకు...కదిలిరా...



రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :

కమలాపురం నియోజకవర్గంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ జాతీయ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన రా... కదిలి..రా సమా వేశంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో సమావేశానికి తరలి వెళ్లారు. లక్కి రెడ్డిపల్లె, రాయచోటి, సంబేపల్లె, చిన్నమండెం, రామాపురం, గాలివీడు మండ లాల నుంచి తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు, ఆయన వెంట కమలాపురం తరలి వెళ్లారు.


## యోగి వేమనకు ఘననివాళులు

రాజంపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

మట్టిలో పుట్టి మాణిక్యంగా వెలిగిన మహాయోగి, ప్రజాకవి, సత్యవాది యోగి వేమన జయంతి వేడుకలు రాజంపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక సరస్వతి విద్యామందిర్‌లో యోగి వేమన చిత్రపటానికి తెలుగుభాష సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు, సంఘ సేవకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ మాట్లాడుతూ తెలుగు భాషలో మరువలేని ప్రజాకవి యోగివేమన అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు రామ చంద్రయ్య నాయుడు, ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, సుబ్రమణ్యం, చీనేపల్లె చెంగయ్య పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేకి వైఎస్ జగన్

రైల్వేకోడూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తూట్లు పొడిచిందని అంబేద్కర్ ఆశయాలకు మేమే వారసులమని చెప్పుకోవడం అత్యంత నీచమాలిన విషయమని రైల్వేకోడూరు కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్‌పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలోని దళిత ఎమ్మెల్యేలకు, దళిత మంత్రులకు చీమకుట్టినట్లు కూడా లేదని, రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేపట్టిన సామాజిక సాధికారత బస్సుయాత్ర ప్రజల నుంచి కాని, ముఖ్య దళితుల నుంచి సరైన స్పందన లేక బస్సుయాత్ర కాస్తా తుష్ యాత్ర కావడం జరిగిందని ఆయన అన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం

కలికిరి, జనవరి 19, ప్రభాతవార్త: 1



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో శుక్రవారం ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం విజయవంతమైంది. సచివాలయ కార్యాలయం ఆవరణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి మంగళ వాయిద్యాల మధ్య సమావేశం జరిగే పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వందలాది మంది డ్వాక్రా సభ్యులు, స్థానిక గ్రామ ప్రజలు హాజరుకావడంతో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు వర్గాల కోసం ప్రధాని మోదీ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో విజయవంతమైంది. ఏపీవో సుజాత, జాతీయ మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి పనుల గురించి మహిళలకు, ప్రజలకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పులి నరేంద్రకుమార్‌రెడ్డి, పి.శ్రీకాంత్, బీజేపీ యువ నాయకులు చింతపర్తి నరేష్, గణేష్, కలికిరి మండలం బీజేపీ అధ్యక్షులు నరేష్, వ్యవసాయాధికారిణి జి.ఆర్.మమతారెడ్డి, మేడికుర్తి వైద్యాధికారిణి కావ్యగంధ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వెలుగు సీసీ ఆంజనేయులు, వీఆర్వో కృష్ణప్ప, సచివాలయం పంచాయతీ కార్యదర్శి జనీఫారాణి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, సచివాలయం ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదా, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు సుమలత, మంజుల, వైసీపీ నాయకుడు మల్లికార్జున, పలువురు గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై పిచ్చి రాతలు రాస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

– తంబళ్లపల్లె వైకాపా నాయకులు

తంబళ్లపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వార కనాథ్‌రెడ్డి తంబళ్లపల్లెను అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపాడని అలాంటి నాయకుడిపై పిచ్చి రాతలు రాస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వైకాపా నా యకులు తీవ్రంగా హెచ్చరిం చారు. శుక్రవారం ఓ దినపత్రిలో ఎమ్మెల్యేపై వచ్చిన వార్తా కథనంపై వైకాపా నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లలో ఏ నాయకుడు చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే చేశారని ఆయన సేవలను కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరో మారు ఇలాంటి అసత్య వార్తలు రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, వైస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆర్బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, యువనేత ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బీసీ నాయకుడు రామ్మూర్తి, గణేష్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డి, చిన్న రాయు డు, చెన్నకేశవరెడ్డి, బాబురెడ్డి, ఆనంద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఊపందుకున్న కులగణన

తంబళ్లపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని 21 పంచాయతీలలో శుక్రవారం కుల గణన కార్యక్రమం ఊపందుకున్నట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమ నిర్వహణపై మండలంలో సుడిగాలి పర్యటన చేసి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కుల గణన కార్యక్రమం, నిష్పక్షపాతంగా ప్రతి గ్రామంలో ప్రతి గడపలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు. కులగణనలో పంచాయతీ కార్యదర్శులే కీలకంగా వ్యవహరించాల్సిన బాధ్యత వారిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ అధికారి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పాలనలో బీసీలకు పెద్దపీట

– మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్

బి.కొత్తకోట, జనవరి 19, ప్రభాతవార్త:

తెదేపాకు బీసీలే ఆయువు పట్టని అలాంటి బీసీల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వంలోనే పెద్దపీట వేసినట్లు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం బి.కొత్తకోటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జయహో బీసీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వైకాపా పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం చేయడంతో పాటు 75 మంది బీసీలను హత్య చేయడం 2500 మందిపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు.నాటి తెదేపా పాలనలో బీసీలకు సబ్సిడీ రుణాలతో పాటు ఆధరణ పథకం కింద వెనకబడిన తరగతుల వారికి చేతి పనిముట్లు, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసిన ఘనత తెదేపాదే అని కొనియాడారు. ఇప్పటికైనా బీసీ సోదరులు ఐకమత్యంతో మనకు భవిష్యత్తులో రక్షణ చట్టం తీసుకువస్తున్న తెదేపాను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ ఈ అరాచక ప్రభుత్వానికి బీసీల సంక్షేమం పట్టలేదని రాబోయే రోజులోనటల ఈ ప్రభుత్వానికి బీసీలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ సాయినాథ్, టౌన్ కన్వీనర్ బంగారు వెంకట రమణ, పోల్ కోఆర్డినేటర్ కుదుం శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర వడ్డెర సంఘ నాయకుడు నాగార్జున, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీధర్‌బాబు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటరమణ, మోటు శివ, రాయచోటి రజక సాధికారిక కన్వీనర్ జ్ఞానమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ శంకరప్పు జయరాం, మేకల రెడ్డిశేఖర్, రాష్ట్ర యాదవ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కమటం నాగరాజు, బీసీ సెల్ అధికార ప్రతినిధి త్యాగరాజు, పార్లమెంటు కురువ సాధికార కన్వీనర్ జనార్ధన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సిద్దప్ప, పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, వడ్డెర జిల్లా అధ్యక్షుడు నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, పాలగిరి సిద్ద, రెడ్డప్పరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తంబళ్లపల్లె నరసింహులు, సుదర్శన్‌రెడ్డి, కుమార్, కనకంటి ప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుకుమార్, మైనార్టీ కార్యదర్శి ఎండీ మస్తాన్, హుసేన్‌ఖాన్, రియాజ్ అలీఖాన్, షమీవుల్లా, ఆరు మండలాల కన్వీనర్లు, బూతు కమిటీ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ ఇన్‌ఛార్జిలు, మాజీ ప్రజా ప్రతనిధులు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

నందలూరు, జనవరి 19 ప్రభాతవార్త

నందలూరు మండల పరిధిలోని కుంపిణీపురం గ్రామంలో నివాసం ఉంటున్న కోనేటి నరసింహులు అనే వ్యక్తి అక్రమ మద్యాన్ని అధిక ధరలతో విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నందలూరు ఎస్ఐ రాముడు తన సిబ్బందితో దాడి పది బాటిల్లను స్వాధీనపరుచకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమ మద్యం అధిక ధరలతో విక్రయిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## దళితుల పట్ల ముఖ్యమంత్రిది కపట ప్రేమే

టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త:

దళితుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ వైపు దళితులపై దాడులు జరుగుతున్నా స్పందించని ముఖ్యమంత్రి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాను దళితుల పక్షపాతి అని చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. రూ.20వేల కోట్లు ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులను తప్పుదోవ పట్టించారన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నా స్పందించకపోవడం శోచనీయమన్నారు. మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా నిజాయితీ పరుడని, లాఅండ్ ఆర్డర్‌ను కాపాడిన వ్యక్తి అని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ట్రాన్స్‌పర్ చేసిన వ్యక్తి కూడా జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కోడికత్తి దాడిలో నిందితునిగా ఉన్న శీనూ ఓ దళితుడని ఆయనకు కూడా బెయిల్ ఇవ్వకుండా వేదింపులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేలకు నియోజకవర్గాల బదిలీలు చేయడం ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేనలను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, పూలమురళి, విజయమ్మ, గండికోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో ప్రతి ఒక్కరూ జనసైనికులు కావాలి

నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు

మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త:



జనసేన పార్టీలో ప్రతి ఒక్కరూ జనసైనికులు కావాలని నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. టిడిపి, జనసేన పార్టీలు కలిసి ఓటర్‌జాబితాలో ఉన్నటువంటి దొంగ ఓట్లను కనిపెట్టాలని, అదే విధంగా మరణించిన వారు గ్రామాల్లో లేనివారి పేర్లను తొలగించేలా బిఎల్‌ఓలతో సంప్రదించాన్నారు. అక్రమ ఓటర్లను తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నరు. ప్రతి పోలింగ్‌బూత్‌వైజు దొంగ ఓట్లను తొలగించేందుకు జనసేన నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ ఓలు, వాలంటీర్లే కాకుండా అక్రమ ఓటర్ల జాబితా బయటపెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దారంహరిప్రసాద్, కప్పల శంకర, చంద్రశేఖర్, వినయ్‌కుమార్‌రెడ్డి, షేక్‌యాసిన్, సోనూ, సుప్రీం హర్ష, గంగాదర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన



మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త :

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు రావాల్సిన బకాయిలు విషయంలో తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ యూటిఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. శుక్రవారం ఈ మేరకు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగానే చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగులు, పిల్లల వివాహాలు, చదువు ఆరోగ్యంకోసం పొదుపు చేసుకొన్న బకాయిలు వేలాదికోట్ల రుపాయలు ఏళ్ళ తరబడి విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వారంలో రద్దు చేస్తామని సిపిఎస్‌ను రద్దు చేయాలని, పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు తక్షణం చెల్లించాలని, 1వతేదీన జీతాలు చెల్లించాలని, సిపిఎస్ ఉద్యోగులకు రూ.2500కోట్లు బకాయిలు చెల్లించాలని,సెలువుల బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట కూడా నిరసన దీఓ చేపట్టి నల్లరిబ్బన్లతో నిరసన దీక్ష నిర్వహించడం జరిగిందిన్నారు.కార్యక్రమంలో యూటిఎప్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు, సహ అధ్యక్షులు హేమలత, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణ, డివిజన్ కన్వీనర్ ఎగవింటి సుధాకర్, రవిప్రకాస్, రెహమాన్, బివి.రమణ, డివిజన్ నాయకులు శ్రీనివాసులు, అంజాద్, గంగులప్ప, శీనప్ప, సురేంద్ర, శ్రీలత, భార్గవి, వెంకటయ్య, ఉత్తన్న రవీంద్ర వెంకటరమణారెడ్డి, భవానిశంకర్, రమేష్, సహదేవ, మునిరతం, రామ్మూర్తి వెంకటరమణనాయుడు, అనీల్, రామచంద్ర, రాము జులాన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

రామసముద్రం, జనవరి 19 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమల రెడ్డిలో వెలసిన మారెమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ పూజారి శీనప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అలంకరణచేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

జిల్లా అధ్యక్షులు షేక్ అల్లాభకస్

మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయాలంటూ జిల్లా అధ్యక్షులు అల్లాబకస్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు అన్ని విధాల సమన్యాయం జరుగుతుందన్నారు. వైకాపా, టిడిపి, బిజెపిలతో ప్రజలు విసుగుపోయారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీ గెలిపొందేందుకు దోహదపడుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీని పటిష్టపరచాలన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 60మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మీనాకుమారి, జనరల్ సెక్రటరీ వెంకటరమణ, బిసి నాయకులు చల్లానాని, మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.బాషా, రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, పివి.రమణ, నాయకులు మహబూబ్‌పీర్, వైవి.రవి, మహ్మద్‌రఫి, రమేష్, ఈశ్వరమ్మ, దివ్య, పద్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగివచ్చేదాకా ఆందోళన కొనసాగిస్తాం

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ నాయకులు శుక్రవారం డిమాండు చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన తెలియజేశారు. ఒక ఏడాదిగా పీఎఫ్, ఏపీజీఎల్ఐ సరెండర్ లీవ్, డీఏ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఏడు విడతల డీఏను వాయిదాలలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి మాట నిలబెట్టుకోలేని పరిస్థితి ఉద్యోగుల పట్ల చిన్నచూపు తగదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 12వ పీఆర్సీ కమిటీని కంటిచూపు చర్యగా వేసి ఉద్యోగులకు మొండి చేయి చూపించారు. ప్రస్తుత ధరలు సూచిక మేరకు 30 శాతం ఇంటీరియల్ రిలీఫ్ చెల్లించాలని వారు డిమాండు చేశారు. ప్రభుత్వం దిగివచ్చి బకాయిలను విడుదల చేసే వరకు విశ్రమించేది లేదని తెలియజేశారు. పీఎఫ్ ఎంత సొమ్ము ఉందో తెలియలేదని అగమ్యగోచర పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారు. ఆందోళనను కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో సదాశివరెడ్డి, చంద్రశేఖర్, రాధాకష్ణ, రమేష్ రెడ్డి, వెంకటరమణ, దేవేందర్‌రెడ్డి, విజయకుమార్, అనిరుద్రయ్య, నారాయణ నాయుడు, ఈశ్వరయ్య, జయరాం, సుధాకర్, రవికుమార్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించండి

ఆర్బన్ సీఐ మోహన్‌రెడ్డి

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రయాణంలో పలు జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాలని సీఐ మోహన్‌రెడ్డి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పట్టణంలోని కడప రోడ్డు మార్గంలో పలు వాహనాల చోదకులు తీసుకున్న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనానికి వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు అతికించారు. వాహనదారులు వేగం తగ్గించి వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చునని వేగం ప్రమాదానికి కారణం అవుతుందని వేడం పనికిరానిది, ప్రాణం తిరిగిరానిది అన్న నియమాలను పాటించాలన్నారు. చోదకులు లైసెన్సులు, ఇన్సూరెన్సు కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీ విజ యకుమార్, నాగేంద్రనాయక్, రవికుమార్, శివ, సురేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు బలిపశువులు కాకండి..!

తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో అధికారపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆనాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా తీర్థయాత్రల పేరుతో ప్రజలు మహిళల్ని తిరుపతికి తరలించి దొంగ ఓట్లు వేసి డాక్టర్ గురుమూర్తి తిరుపతి ఎంపీగా గెలిపించారని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారులు సైతం అధికార పార్టీ నాయకుల మాటలకు తలొగ్గి తప్పు చేశారని నేడు ఎలక్షన్ కమిషన్ తేల్చడంతో సస్పెన్షన్‌కు గురైయ్యారన్నారు. ఎలక్షన్ కమిషన్ అధికారులపై నమ్మకంతో ఎన్నికల విధులు అప్పగిస్తే లాగిన్ లోకి చొరబడి మార్పులు, చేర్పులు చేసి దొంగ ఐడీలు , దొంగ ఓట్లు చేర్చి నేడు ఉద్యోగం నుంచి సస్పెన్షన్, అవమానం కావడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట విని తమ పరిధికి మించి తప్పు చేశారని ఆరోపించారు. తప్పు చేసిన ఏస్థాయి అధికారైనా రేపు అవమానం కాక తప్పదని హెచ్చరించారు. కాబట్టి నష్టపోయేది అధికారులే తప్పు చేసిన నాయకులు తప్పించుకుంటారు. కానీ బాధ్యత గల అధికారులు ఎవరూ తప్పించుకోలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రాగానే తప్పు చేసిన వారిని వదిలిపెట్టే పరిస్థితి ఉండదన్నారు.

## చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలి

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



ఆరోగ్య సమస్యలు నివసించే ప్రాంతం, తెగ, వ్యాధులు ఆరోగ్యసేవలపై అవగాహన కొరత తదితర అంశాలపై వ్యాధులు వాటి ఉదతి ఆధారపడి ఉంటాయని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ వైద్యులు ఆదేశాల మేరకు చింతలబైలు, యనాదుల కాలనీలో చిరు వ్యాధుల చికిత్సలు, మందులు పంపిణీ ముందస్తు వ్యాధుల నిర్మూలనలో భాగంగాం ఆరోగ్య వైద్య కార్యక్రమాలు పారామెడికల్ బందం నిర్వహించడమైంది. ఈ సందర్భంగా చెడు అలవాట్లు, పొగాకు వాటి ఉత్పత్తులకు మద్యపానం మొదలగు వ్యసనాలకు దూరంగా ఉండాలని శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పర్శలేని మచ్చలు కుష్టు కావచ్చునని వ్యాదుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స పొందాలన్నారు.కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాసులు, ఏఎన్ఎం ఫామున్నీసా లావణ్య, హంసవేని పాల్గొన్నారు.

## ఎస్సీల ద్రోహి జగన్‌రెడ్డి

రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :

రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అమలు చేయలేని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీల ద్రోహి అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడమా? ఇది ముమ్మాటికి మరోసారి దళితులను మోసం చేయడానికే అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో దళితులను మోసం చేసిన ఏకైక వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్ అని, అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రారంభించే అర్హత ఏ మాత్రం లేదన్నారు. అసలు వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగున్నర ఏళ్లలో దళితులపై 6వేలకు పైగా దాడులు జరిగాయని, ఇలా దాడులు జరుగుతుంటే ఈ వైసీపీ ప్రభుత్వం చూస్తూ ఉండిపోయిందన్నారు. అసలు దళితులకు ఏం చేశావో ఒకసారి పునరాలోచన చేసుకోవాలని జగన్‌రెడ్డికి సూచించారు. గతంలో తెలుగుదేశం పార్టీ అమలు చేసిన 27 సంక్షేమ పథకాలను ఈ వైసీపీ ప్రభుత్వంలో వేల మంది దళితులపైన దాడి జరిగిందని అసలు వారి గురించి పట్టించుకునే దాఖలాలే లేవని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప దళితులకు న్యాయం జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి, సంబేపల్లి మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి, పేమ్మాడపల్లి సర్పంచ్ వాసు, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## బీసీ గర్జనను జయప్రదం చేయండి



బద్వేలు రూరల్, జనవరి19(ప్రభాతవార్త ):

ఈ నెల 21వ తారీఖున కడప ప ట్టణంలోని టూటౌన్ పోలీసుస్టేషన్ వద్ద ఉన్నకళాక్షేత్రం నందు జరగబోయే బీసీ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పూలే జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి, పౌరవేదిక కన్వీనర్ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదిన కడపలో జరగబోయే బీసీ గర్జన కార్యక్రమానికి బద్వేలు నియోజకవర్గంలోని అన్ని బీసీ కులాలు, సంఘాలు, ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిబాబు సమక్షంలో బీసీల న్యాయమైన కోర్కెల, సాధన కొరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేయడమైనదని ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పీరయ్య, ఆవాజ్ కమిటి అధ్యక్షులు సత్తార్, సింగరయ్య, పిచ్చయ్య, యల్లయ్య, సురేష్‌తో పాటు ముస్లింమైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రముఖ న్యాయవాది మృతి

మదనపల్లెక్రైం, జనవరి 19 ప్రభాతవార్త :



గుండెపోటుతో ప్రముఖ న్యాయవాది మృతి చెందిన విషాదకర సంఘటన పట్టణంలో శుక్రవారం వెలుగు చూసింది. పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లో కాపురం ఉంటున్న ప్రముఖ న్యాయవాది భరత్ భూషన్(50) గురువారం రాత్రి గుండెపోటుతో కుప్పకూలాడు. అతని కుటుంబీకులు ఆసుపత్రికి తరలించే లోపే కన్నుమూయడంతో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. శుక్రవారం ఈ విషయం వెలుగులోకి రావడంతో బార్ అసోసియేషన్‌తో పాటు స్థానిక న్యాయవాదులు మృతిని కుటుంబం వద్దకు చేరుకొని సంతాపాన్ని తెలియజేశారు.

## తెదేపా జాతీయ నేతకు జనసేన నాయకులు ఘన సన్మానం

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



ఈనెల 24వ తేదీ తెదేపా అధినేత నారా చంద్రబాబు పీలేరు పర్యటన నిమిత్తం సభ విజయవంతం చేయడానికి జనసేన ఇన్‌చార్జి బెజవాడ దినేష్ ,నాయకులు, కార్యకర్తలకు తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విన్నవించారు. నగిరి పల్లెలో నివాసంలో ఆయనతో కలిశారు. అనంతరం కిశోర్‌కుమార్‌రెడ్డిని దినేష్‌తో పాటు అందరూ ఘనంగా సన్మానించారు. తెదేపా శ్రేణులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనాలని కిశోర్‌కుమార్‌రెడ్డి వారికి సూచనలిచ్చారు. బహిరంగ సభకు పీలేరు జనసైన్యం కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాటసారి, రెడెప్ప, జనసేన నేతలు మున్నా, గౌస్, సాఫి, మహేష్, అస్లాం, జాబీర్, రవి, షావల్లి, ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

## ఎత్తైన విగ్రహాలతో దళితుల జీవితంలో మార్పులు ఉండవు

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎత్తైన అంబేద్కర్ విగ్రహంను శుక్రవారం ఆవిష్కరించింది. కేవలం ఈప్రభుత్వం ప్రచార ఆర్భాటాల కోసం ప్రతి నియోజకవర్గాల నుంచి సచివాలయ పరిధిలో ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసుకుని విజయవాడకు దళిత సోదరులను తరలించడం జరిగింది. కేవలం మా ప్రభుత్వం ఎత్తైన అంబేద్కర్ విగ్రహం పెట్టామని చెప్పుకోవడానికి ఈసభ ఉపయోగపడుతుంది తప్ప ఎక్కడ కానీ నష్టపోయినటువంటి దళిత సోదరుల గుండెల్లో రగులుతున్న జ్వాలలను అర్పలేదని సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ శుక్రవారం తన కార్యాలయంలో అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరకాలంలో రాష్ట్రంలో అనేక మంది దళిత సోదరులు ఏవిధంగా చనిపోయారో రాష్ట్రప్రజలందరు కూడా ప్రత్యక్షంగా చూస్తున్నారని వారు అన్నారు. నియోజకవర్గాల వారిగా జరిగినటువంటి ఇలాంటి సంఘటనలపై శుక్రవారం కూడా దళిత ఎమ్మెల్యే కానీ దళిత మంత్రి కానీ, అసెంబ్లీలో ప్రస్తావించినటువంటి చరిత్ర వీళ్లకి లేదు. అంబేద్కర్ గారి ఎత్తైన విగ్రహం ఏర్పాటులో ప్రచార ఆర్భాటాల కోసం ప్రభుత్వాన్ని పొగడడం కోసం పోటీపడి సమయాన్ని ఖర్చు చేస్తున్నారు. ఒక్క రోజైనా అంబేద్కర్ విదేశీ విద్యపైకానీ, ఎస్సీ, ఎస్టీలోన్లపై కానీ మాట్లాడే సాహసంగానే వీరు చేయలేదు. ఈవిషయాలన్నీ కూడా దళిత సోదరులు అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నానని టీఎల్ వెంకటేష్ తెలిపారు.

## ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

పులివెందుల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త ః



లింగాల మండలంలోని లీలావతి వృద్ధాశ్రమంలో శుక్రవారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో వేమారెడ్డి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ పులివెందుల మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, చింతకుంట మహేశ్వరరెడ్డి, రామానుజన్‌రెడ్డిని సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, రాయలసీమ యూత్‌వింగ్ చప్పిడి జగదీశ్వర్‌రెడ్డి, మానవహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రసూల్, పులివెందుల యాదవ సంఘం నాయకులు సాయి, విలేకర్ల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు వచ్చే సిబ్బందికి వివరాలు ఇవ్వండి

వేంపల్లె, జనవరి 19, ప్రభాతవార్త ః



కులగణన నిర్వహించేందుకు ఇళ్లవద్దకు వచ్చే సిబ్బందికి ప్రజలు వివరాలు ఇవ్వాలని ఎంపీడీవో దివిజ సంపతి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాలనే దృక్పథంతో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే నిర్వహిస్తోందన్నారు. మండలంలో శుక్రవారం సర్వేని ప్రారంభించారు.

## ఈ నెల 22న గాలివీడులో శ్రీరామ శోభాయాత్ర

గాలివీడు, జనవరి 19(ప్రభాతవార్త):



అయోధ్యలో శ్రీ రామజన్మ మందిర ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా ఈ నెల 22న గాలివీడు పట్టణం గేటు వద్ద వెలసిన శ్రీ రామాలయంలో ఆలయ కమిటీ, ఆయా గ్రామ, మండల ప్రజల ఆధ్వర్యంలో భారీ శోభాయాత్రను చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ రామాలయంలో శోభాయాత్ర గురించి ఆటోమైక్ ద్వారా అనౌన్స్‌మెంట్, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. శోభాయాత్రలో సోమవారం ఉదయం నుంచి అబిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం నుండి శ్రీరామ శోభాయాత్ర ఉత్సవమూర్తుల భారీ ఊరేగింపు, ఊరేగింపులో చెక్కభజనలు, కోలాటాలు, కళాకారుల వేషాలు, బాణసంచాలతో గాలివీడు పురవీధుల్లో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అశేష జనవాహిని మధ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ

బ్రహ్మంగారిమఠం, జనవరి19(ప్రభాతవార్త ):



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా 21 అడుగుల పీఠం మీద 120 అడుగు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్య మైదానంలో 404కోట్ల రూపాయలతో అత్యంత ఆధునీకరంగా నిర్మించిన విగ్రహాన్ని శుక్రవారం రాత్రి 6.30 గంటల ప్రాంతంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు.ఈ మహత్తర ఘట్టాన్ని శాసనసభ్యులు రఘురామిరెడ్డి, సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, వ్యవసాయ సలహామండలి అడ్వయిజర్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారం ద్వారా నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ , మైనార్టీ ,మహిళలు, యువకులకు ప్రజలకు కనువిందు చేశారు. ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా నబూతో నభవిష్యత్ అన్న రీతిలో అత్యంత వైభవంగా దళితులు , బడుగు, బలహీన వర్గాలకోసం అందరి ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం హర్షించదగిన విషయమని నియోజకవర్గ పరిధిలో ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించేందుకు వచ్చిన వారికి నాణ్యమైన భోజనం అందించారు. పెద్ద స్క్రీన్ మీద విజయవాడలో జరుగుతున్న ప్రత్యక్ష ప్రసారాన్ని శాసనసభ్యులు రఘురామిరెడ్డి అక్కడికి వచ్చిన వారికి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్ చంద్ర ఓబుల్‌రెడ్డి, అధికారులు మరియు వైసీపీ అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, అధిక సంఖ్యలో, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవుల మృతిపై నిరసనకు దిగిన రైతులు

రామాపురం, జనవరి 19, ప్రభాతవార్త:



గత నెల రోజుల నుంచి రాచపల్లి గ్రామంలో 15 ఆవులు మృతి చెందడంతో ఆవుల యజమానులు శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలోని మూడు రోడ్ల కూడలిలో మృతి చెందిన ఆవుతో నిరసనకు దిగారు. మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డికి చెందిన 4 ఆవులు, ప్రసాద్‌రెడ్డివి 4, అమృతనాయుడుకు చెందిన ఒక ఆవు నెల రోజుల నుంచి మృతి చెందుతున్నాయి. ఈ మేరకు మొత్తంగా 15 ఆవులు గత నాలుగు రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో రైతులు నిరసన చేపట్టారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పలికే ఆవులు మృతి చెందడంతో ఇప్పటికే లక్షలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. విషయం పై అధికారులకు తెలపడంతో రాయచోటి డీడీ మాలకొండయ్య, లక్కిరెడ్డిపల్లె ఏడీ బెనర్జీలు తమసిబ్బందితో స్థానిక పశువైద్యాధికారి కార్యాలయానికి వచ్చారు. హుటాహుటిన మండల కేంద్రానికి చేరుకొని డీడీ మాలకొండయ్య మాట్లాడుతూ మృతి చెందిన పశువులు విటమిన్ల లోపంతో మృతి చెందుతున్నట్లు తెలిపారు. శనివారం రాచపల్లి గ్రామంలో పశువైద్య సిబ్బంది పర్యటించి బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటామన్నారు. అలాగే మిగతా రైతుల పశువులను కూడా పరిశీలిస్తామని ఈ సందర్భంగా సూచించారు.

## నందిమండలంలో ఆరోగ్యసురక్ష


పెండ్లిమర్రి, జనవరి 19, ప్రభాతవార్త:



మండలంలోని నందిమండలం సచివాలయం-2లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డా.నాగరాజు తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, ఎంటమాలజిస్ట్ ఖాజా, ఎంపీహెచ్ఈవో ప్రసాద్, మండల ప్రజా పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, సచివాలయ సెక్రటరీ రమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ కె.వినయ్‌కుమార్‌రెడ్డి, స్పెషలిస్ట్ జనరల్ సర్జన్ డా.షర్మిల, జనరల్ మెడిసిన్ డా.ఇంద్రాని, ఓస్తాలమిక్ ఆఫీసర్ గంగయ్య, ఎంపీహెచ్ఈవో రాంప్రతాప్, పీహెచ్ఎన్ మోర్గరేట్, ఎంపీహెచ్ఎస్ డా.రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ, ఫార్మాసిస్ట్ లక్ష్మీ ఎనీరజ, సీహెచ్‌పీఎస్, ఏఎన్ఎంలు, ఎంపీహెచ్ఏ, ఆశా, డీఈవో కృష్ణ, ఆరోగ్య మిత్ర నాగలక్ష్మి పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి ఆరోగ్యం

నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంతో ప్రజలందరికి మెరుగైన ఆరోగ్యం అందుతుందని వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కురవంక పంచాయితీలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో సచివాలయం ముందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి బరోసా కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్సలు చేయించుకోవడానికి 3వేలకు పైగా జబ్బులు తీసుకొచ్చారన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులతో సమానంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. రూ.25లక్షల వరకు ఆరోగ్య శ్రీ కింద పేదలకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యం కోసం పెద్దపీట వేశారన్నారు. కురవంక సర్పంచ్ చలపతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను తొలుత గజమాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పసుపులేటి శశికుమార్, ఎంఈఓ బానుప్రసాద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 401మందికి ఆరోగ్య పరీక్షలు



పులివెందుల టౌన్, జనవరి 19, ప్రభాతవార్త :

పులివెందుల మండలంలోని ఎర్రబల్లె సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 401మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల ప్రజలు వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు ఎంపీడీవో వెంకటేష్, డాక్టర్ లిఖిత, స్పెషలిస్టు డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల సేవ చేయడానికి ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుంది

- ఏపీఎస్ ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి

రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :



రాష్ట్రంలో ప్రయాణీకుల సేవ చేయడానికి ఏపీఎస్ ఆర్టీసీ ముందుంటుందని ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి అన్నారు. రాయచోటి ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను పిటిడి ప్రభుత్వ ఉద్యోగులుగా మార్పు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కరోనా లాంటి క్లిష్టతర పరిస్థితుల్లో రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లిందని అన్నారు. రవాణా ఉద్యోగుల జీతభత్యాల కొరకు ఇప్పటికే 12000 కోట్లు రూపాయలు చెల్లింపవు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణీకులకు సురక్షితమైన, విలాసవంతమైన ప్రయాణం కొరకు ఒక వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు, 1500 డీజల్ బస్సులు అందుబాటులోకి రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్నట్టు రాజారెడ్డి తెలిపారు. 2024-25కు గాను అత్యధిక ఆదాయం 500 కోట్లగా పెంచుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విధంగా రిటైర్డ్ రవాణా ఉద్యోగులకు ఈహెచ్ ఎస్ కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా దసరా దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలు సమయాలలో ప్రయాణీకులపై ఎటువంటి భారం మోపకూడదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు రాజారెడ్డి తెలిపారు. ఆదాయాలు లేక అప్పుల బాటలో నడుస్తున్న తరుణంలో 2500ల కోట్ల రూపాయలు రుణాలను సాధ్యమైంది అన్నారు. అనునిత్యం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే కార్మికులు నడవాలని రాజారెడ్డి కోరారు.

### ఈనెల 20న ఆర్టీసీ సమస్యలపై డయల్ యువర్ ఏపీఎస్ ఆర్టీసీ


- జిల్లా ప్రజా రవాణాధికారి రాము

జనవరి 20వ తేదీన ఆర్టీసీ సమస్యలపై డయర్ యువర్ ఏపిఎస్ ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి పి. రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఏపీఎస్ఆర్టీసీ సంబంధించి ఎటువంటి సమస్యలున్న ఈనెల 20వ తేదీ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు నిర్వహించే డయర్ యువర్ జిల్లా రవాణా అధికారి కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేయాలన్నారు. కావున జిల్లాలోని ప్రజలు, ప్రయాణీకులు తమ సమస్యలను సూచనలు, సలహాలను 8985283211 అనే నెంబర్లు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చునన్నారు.

## 28 నుంచి 67వ జాతీయ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు

- డిఆర్‌ఓ సత్యనారాయణ

రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :



జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు రాజంపేటలో అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని డిఆర్‌ఓ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ ఛాంబర్‌లో 67వ జాతీయ స్థాయి అండర్ 14 బాలిక కబడ్డీ పోటీల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జాతీయ స్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలు రాజంపేట పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని జవహర్ నవోదయ పాఠశాలల నుంచి 44 టీంలు రావడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలకు సంబంధించి ఇప్పటి వరకు 31 టీంలు ఆన్‌లైన్ రిజిస్టర్ చేయించుకోవడం జరిగిందని, ఆసక్తిగలవారు ఈనెల 22 వరకు ఆన్‌లైన్ రిజిస్టర్ చేయించుకోవచ్చునన్నారు. కబడ్డీ, క్రీడా పోటీలకు 450 మంది క్రీడాకారులు రావడం జరుగుతుందన్నారు. టెక్నికల్, ఇతరులు 150 మంది ఈ ప్రాంతానికి చెందిన లోకల్ పీడీలు, పిఇటిలు, 150 మంది హాజరు కావడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు వసతి, భోజన, ట్రాన్స్‌ఫోర్ట్‌కు సంబంధించి 20 కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఘనంగా నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిఆర్‌ఓ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ వసంత, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను త్వరగా సమర్పించండి


- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లాలో నియోజకవర్గాల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లోని ముసాయిదా ఓటర్ల జాబితా 2024 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా 2024 ఈనెల 22వ తేదీ నాటికి పూర్తవుతుందని, అనంతరం ఎన్నికల సంఘం అనుమతి తర్వాత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా అందించడం జరుగుతుందన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే వెంటనే సమర్పించాలని కోరారు. అభ్యంతరాలకు సంబంధించి ఆర్‌పిఏ చట్టం 1951లోని సెక్షన్ 31కు అనుగుణంగా అభ్యంతరాలను సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ సత్యనారాయణ, మదనపల్లె, రాయచోటి ఆర్డీవోలు మురళి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేమన విశ్వకవి, మహాయోగి



వేంపల్లె, జనవరి 19, ప్రభాతవార్త :

వేమన మహాకవి, మహాయోగి, గొప్ప సంఘ సంస్కర్త అని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శ్లాఘించారు. మహాకవి వేమన 373వ జయంతిని కాంగ్రెస్ నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వేమన విశ్వకవి అన్నారు. ఆయన పద్యాలు సార్వజనీనం, సార్వకాలీనం, సార్వ ప్రాంతీయం అన్నారు. సమాజంలోని మూఢాచారాలను, అరాచకాలను, ఆకృత్యాలను, అన్యాయాలను తన కవితా ఖడ్గముతో చీల్చి చెండాడిన కవితా ఖడ్గ తిక్కన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రెడ్ల సంఘం ప్రతినిధి అంజన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామక్రిష్ణ, ఉత్తన్న, అమర్, రాజా, రమేష్, రవి, బద్రి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి సభలో చంద్రబాబును కలిసిన గాజుల ఖాదర్‌బాషా

## చిట్వేలిలో యోగి వేమన జయంతి వేడుకలు

చిట్వేలి, జనవరి 19 ప్రభాతవార్త



కవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా చిట్వేలి గ్రామంలోని పంచాయతి ఆవరణలో గల వేమన విగ్రహానికి మానవతా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేమన మన చిట్వేలి ప్రాంతవాసి అని పలు ఆధారాలున్నాయన్నారు. అటవెలదితో అద్భుతమైన పద్య కవిత్వాన్ని రచించి పామరులకు కూడా అర్థమయ్యే సరళ భాషా రీతిలో సలహాలు, సూచనలు చేసి ప్రజలను చైతన్యవంతులుగా వేమన చేశారన్నారు. సిపి బ్రౌన్ పరిశోధనలతో వేమన పద్యాలు వెలుగులోకి వచ్చాయని ఆంధ్ర కెరీర్‌గా వేమన పేరు పొందారన్నారు.కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి మనిరావు, శ్యాంకుమార్,పంచాయతి సిబ్బంది నరసింహా,వెంకటేశు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ లక్ష్యంగా కోడూరు

పంజం, ధ్వజారెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 19 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైల్వేకోడూరు పట్టణాన్ని స్వచ్ఛభారత్ లక్ష్యంగా పని చేస్తున్నామని పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి పంచాయతికి చెత్తబుట్టలను అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో మండలాన్ని ఎంతో పరిశుభ్రతతో పాటిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కోడూరు గ్రామ పంచాయతి ఉపసర్పంచ్ తోట శివసాయి నేతృత్వంలో ఎంతో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామీణ ప్రాంతాల్లోని మౌళిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతి పంచాయతిలోను ప్రభుత్వ నిధులతో మౌళిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఒ జాషువా, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, చంద్రశేఖర్, రామక్రిష్ణ, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, ఎంపిటిసిలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## రా! కదలిరా!! సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

ఖాజీపేట, జనవరి 19, ప్రభాతవార్త :



మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజీపేట మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో రా! కదలిరా!! సభకు శుక్రవారం నాడు వందలాది వాహనాలలో ఖాజీపేట మండలం నుండి తెలుగు దేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి,ఖాజీపేట ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,గంగిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి(చిన్నా),సిద్దారం కదిరుల్లా,తుట్టే రాము యాదవ్,త్రిపురవరం హరినాథ్ రెడ్డి,గోవిందు సుబ్బయ్య,బండి వెంకటేష్,పల్లె గంగాధర్,తదితర నాయకులు స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## సీఎం జగనన్నతోనే ప్రజా సంక్షేమం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, జనవరి 19 ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే పట్టణంలోని సాయిరాం వీధి, సైనిక్‌నగర్, మారుతినగర్‌లలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అందించిన పథకాలు లబ్ధిదారులకు వలంటీర్లు చదివి వినిపించారు. అలాగేస్థానికంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో వందశాతం అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రతిపక్ష తెదేపా నాయకులు ఆచరణకు సాధ్యంకాని ఉచిత హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, సర్పంచి జీనత్ షఫీ, వైసీపీ యువనాయకులు రాకేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షులు డాక్టర్ హబీబ్‌బాసా, స్టాంపుల నరసింహారెడ్డి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎన్‌వి.చలపతి, ఉదయ్‌కుమార్, మహితా ఆనంద్, సునీల్‌రెడ్డి, షాకీర్, కాలనీ చిన్న, మహేశ్వరరెడ్డి,నాగభూషణం, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

## జీతాలు ఎంత పెంచుతారో చెప్పాల్సిందే

రాయచోటి, జనవరి 19, ప్రభాత వార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి బొత్స సత్యనారాయణ జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతాం సమ్మె విరమించండి అంటున్న ప్రభుత్వ పెద్దలు వేతనాలు ఎంత పెంచుతారో స్పష్టంగా చెప్పాలని, అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేశామని బొత్స సత్యనారాయణ చెప్పడం సరికాదని, సమస్యలు పరిష్కరిస్తేనే సమ్మె విరమణ జరుగుతుందని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా కన్వీనర్ నాగేశ్వరి తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో 39వ రోజు వినూత్నంగా కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట ప్రకారమే అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని, సమస్యలు పరిష్కరిస్తే సమ్మె విరమిస్తారని, ప్రభుత్వం మొండిపట్టుదలకు పోయి అంగన్వాడీలను ప్రజలను, తల్లులను, బిడ్డలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, సుజాత, అనురాధ, రజినీ, లోకేశ్వరి, రామ తులసమ్మ, విజయ కుమారి, రేణుకా పాల్గొన్నారు.

## విజయమ్మ ఆధ్వర్యంలో చంద్రబాబు సభకు తరలివెళ్లిన నాయకులు



బద్వేలు, జనవరి19(ప్రభాతవార్త ):

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కమలాపురంలో నిర్వహించే రా కదలిరా కార్యక్రమానికి బద్వేలు నుంచి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె తనయుడు రితేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో భారీగా బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గంలోని 7 మండలాలనుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున 350 వాహనాలలో సభకు తరలివెళ్లారు. సభవిజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ప్రతినాయకుడు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, రాబోయే ది టీడీపీ ప్రభుత్వమేనని ఇప్పటికే టీడీపీ హయాంలో చేపట్టిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకానికి అనూహ్య స్పందన వస్తోందని, రాబోయే ఎన్నికలలో బద్వేలు టీడీపీ అభ్యర్థి భొజ్జా రోశన్నను గెలిపించాలని కోరారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



లక్కిరెడ్డిపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోసం గత 38 రోజులుగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారానికి సమ్మె 39వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె ముందు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అరినపంచి తమ గోడును ఆయనకు విన్నవించుకున్నారు. ఎన్నికలకు ముందు సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రభావతి, ఇరగమ్మ, లక్ష్మిదేవి, నాగవేణి, మూడు మండలాల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరం

- డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య

తంబళ్లపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:



ప్రభుత్వం నిరుపేద గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వారి పాలిట ఓ వరమని డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య కొనియాడారు. శుక్రవారం కుక్కరాజుపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలలోని మారుమూల గ్రామాల్లోని రోగులకు వైద్యులు ఆశాలత, వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, కోసువారిపల్లె పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వేమారెడ్డి, కార్యదర్శి సుమతి, వీఆర్వో శ్రీనివాసులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. సిబ్బంది ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## 380 మందికి వైద్య పరీక్షలు



దువ్వూరు, జనవరి 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 పథకం కింద 380 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి డా.సునీతా కులదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వికసిత, నాగయ్య, శ్రీలలిత, చంద్రమౌళి తదితరులు పాల్గొని చింతకుంట గ్రామస్థులు వైద్య పరీక్షలు చేశారు. 10 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 9 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. 380 మందికి బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది రాజగోపాల్, శాంతకుమారి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును సత్కరించిన మునిశేఖర్ రెడ్డి

చాపాడు, జనవరి 19, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కడప జిల్లా కమళాపురంలో జరిగిన రా కదరిరా బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సభా వేదికపై టిడిపి కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సుధాకర్ యాదవ్‌తో కలిసి సభా వేదికపై చంద్రబాబును సత్కరించారు. ఈ సంధర్భంగా మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం తథ్యం అని తెలిపారు.